నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 07, మే 2024 పేజీలు: 04

## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- కాంగ్రెస్ గూటికి ముఖ్య నేత రామ సహాయం కిషోర్ రెడ్డి

2



# గెలుపు దిశలో 'ఆరూరి' ముందంజ

## ఓరుగల్లుపై కాషాయజెండా రెపరెపలు..

- అందరి అంచనాలు తలకిందులు..
- ప్రచారంలో దూసుకెళ్తున్న అరూరి రమేష్..
- ప్రత్యర్థులను ఖంగుతిపిస్తున్న వైనం
- ఎండను లెక్కచేయని ఆత్మవిశ్వాసం..
- ఎక్కడకెళ్లినా.. జనం నీరాజనాలు..

వరంగల్, (నేటి న్యూస్‌ఫోకస్)-మే6: గెలుపే లక్ష్యమంగా.. ప్రచారంలో దూసుకపోతున్నా అరూరి రమేష్ మొక్కవోని ధైర్యంతో గుండెనిండా ఆత్మవిశ్వాసం నింపుకొని ఓరుగల్లుపై కాషాయ జెండను ఎగురవేస్తానని ధీమాగా కదులుతున్నాడు. ఎక్కడకు వెళ్లిన ప్రజలు నీరాజనలు పలుకుతున్నారు. పలు గ్రామాలలో తన కుటుంబ సభ్యునిడిగా, సోదరుడిడా ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ పార్టీలో అరూరి రమేష్ ఎదురుకున్న ఇబ్బందుల దృశ్యం ప్రజలు ఆయనపై ఆధరాభిమానాలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అరూరికి మిగతా 2లో..





## మామిడి రైతులను, ఇండ్లు కూలిపోయిన

# బాధితులను ఆదుకుంటాం

### సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి..



పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)మే 06: నియోజకవర్గంలోని వివిధ మండలాలలో పర్యటించి, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అధికారులను అప్రమత్తం చెయ్యాలని కోరారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దని మీ అందరికి అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా కల్పించిన యశస్విని రెడ్డి. బలమైన ఈదురు గాలులతో పాటు వడగళ్ల వర్షానికి మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లిందని, పేదల ఇండ్లు ఈదురు గాలులకు లేచిపోవడంతో పాటు కూలిపోయాయని బాధితులందరినీ ఆదుకునేందుకు సత్వర చర్యలు చేపడతామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మిగతా 2లో..

# గెలుపు దిశలో 'అరూరి' ముందంజ





(మొదటిపేజీ తరువాయి..)

అనుకూల పవనాలు వీస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాజకీయ నేతల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.మొదటి సారి ఎన్నికల్లో వర్ధన్న పేట నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీ సాధించి రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్నాడు.

వరంగల్ పార్లమెంట్ స్థానంలోని అనేక గ్రామాల్లో, మండలాల్లో ప్రజలతో ఆయనకు తత్సంబంధాలు ఉన్నా యి. బీజేపీ పార్టీ నుండి వరంగల్ అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించిన నాటి నుండే ప్రచారాన్ని మొదలు పెట్టారు.
వరంగల్పార్లమెంట్ స్థానంలో హన్మకొండ, వరంగల్, వర్ధన్నపేట, స్టేషన్ఘన్పూర్, భూపాలపల్లి, పాలకుర్తి, పలకాల ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అ సెగ్మెంట్లలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లుతూ.. సుస్థిర పాలనకు, అవినీతి రహిత దేశం కోసం మళ్లీ నరేంద్రమోదీని ప్రధా న మంత్రి చేయాలని, అందుకు అరూరి రమేష్ వరం గల్ పార్లమెంట్ స్థానం నుండి గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నా రు. మరోపక్కా ప్రత్యర్థుల కన్నా ఒక అడుగు ముందు కేసి అరూరి రమేష్ ప్రచారంతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి వచ్చే నాయకులను, కార్యకర్తల ను పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువ కప్పుతు న్నాడు. అయితే వర్ధన్నపేట నియోజవర్గం నుండి ఆరూ రి రమే ష్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేశాడు. అందు లో ఆ నియోజకవర్గంలో మేజార్టీగా మాదిగ సామాజిక వర్గం ఉండడం విశేషంగా చెప్పవచ్చు. అరూ రి రమేష్ ను వర్ధన్నపేట నియోజకవర్గంనుండి రెండు పర్యాయా లు ఎమ్మెల్యే చేసిన అనుభవంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నాడు. టీఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ టీకెట్ ఇవ్వకపోగ ఏ పార్టీలోకి వెళ్లకుండ కట్టడి చేయడం జరి గింది. అనేక హైడ్రామాల నేపథ్యంలో అరూరి రమేష్ కమలం గూటికి చేరి ప్రత్యర్థుల అంచ నాలకు అంద కుండ ఎన్నికల్లో ప్రచార సరళిని పెంచాడు. ఎండను లెక్కచేయకుండ ఇంటింటికి తిరుగుతూ అమ్మలక్కలతో ముచ్చటి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటున్నాడు. ఎంపిగా తనకు ఒక్క అవకాశం ఇవ్వండి వరంగల్ పార్ల మెంట్ను అభివృద్ధి పథంలో నడిపిస్తానంటు వారికి అభ యమిస్తు ముందుకు కదులుతున్నాడు. అరూరి రమేష్ ప్రచార సరళి, ఆపాతృత, పలకరింపుతో ఓట్లను ఆకట్టుకుంటున్నా డు.అరూరి రమేష్ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎంత ఉత్సహంగా ప్రచారం చేయడం చూస్తుంటే గెలు సేందుకు అవకాశాలు మెండుగా ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## పాలకుర్తిలో బీఆర్ఎస్కు బిగ్షాక్



- కాంగ్రెస్ గూటికి ముఖ్య నేత రామ సహాయం కిషోర్ రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 06:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది..మాడీపెల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యంత సన్నిహితుడు సీనియర్ నాయకులు కాంగ్రెస్లో చేరాబోతున్నారు. పాల కుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో నేడు రామ సహాయం కిశోర్ రెడ్డి కండువా కప్పుకోనున్నారు. అతని అనుచర వర్గం తో నేడు కాంగ్రెస్ చేరాబోతున్నారు.

## విద్యుత్ ఘాతానికి పాడి గేదెలు మృతి

**వేములపల్లి మే 6(నేటి ఫోకస్ న్యూస్):** విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటనసోమవారం మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన



వివరాల ప్రకారం చింతరెడ్డి సైది రెడ్డి, లేకి రెడ్డి మంగమ్మల పాడి గేదెలు ఇంటి నుంచి రోజువారీగా మేతకు గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్ళాయి. రెండు పాడి గేదెలు మేత వేసుకుంటూ వెళుతున్న క్రమంలో పొలం గట్టు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న తీగను తాకడంతో విద్యుదా ఘాతానికి గురై రెండు పాడి గేదలు అక్కడికక్కడే మృతి మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెలు ఒక్కొక్కటి సుమారు40 వేల రూపాయల వరకు ఉంటాయని పాడిపై ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## మామిడి తోట రైతులను, ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకుంటాం..

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. ఆదివారం సాయంత్రం విచిన బలమైన ఈదురుగాలులకు, వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, మామిడికాయలు, రాలిపోవడంతో పాటు ఇండ్లు కూలిపోయాయి అన్న సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.. సోమవారం పాలకుర్తి మండలం వావిలాల, మంచుప్పుల, గుడికుంట తండాలను సందర్శించి నష్ట పరిహారాన్ని పరిశీలించారు. బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్ట పరిహారంపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వడగళ్ల వర్షానికి, ఈదురు గాలులకు నష్టపోయిన మామిడి రైతులకు, పంట రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రజా పాలనలో ప్రభుత్వం



అందించే గృహాల ను మొదటి ప్రాధాన్యతలో కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. రైతులెవ్వరు అధైర్య పడరాదని, ఎన్నికల అనంతరం పరిహారాన్ని అందజేస్తామని తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, కుమార్, రాజేష్ నాయక్, హరీష్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.







## ఓటు హక్కును ప్రతి ఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలి

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)మే 06:**

యువత,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని ధర్మన్నకాలనీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు స్వీఫ్ యాక్టివిటీస్, సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు, ఇంటి ఇంటి ప్రచార రథాలు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్విఫ్ నోడల్ అధికారి జనుగు మరియన్న, జిల్లాలో ఉన్న పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీ, కాలేజీలు, రైల్వే స్టేషన్స్, బస్ స్టేషన్లు, పరిధిలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, వార్డులు, గ్రామాలకు,పురపాలక సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించి పకడ్బందీగా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల ప్రచారం స్టార్ క్యాంపైనర్ జబర్దస్త్ రాజమౌళి, స్పెషల్ ప్రకటనలు, వాయిస్ మెసేజ్ లు, ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారినీ బి.ప్రేమలత, సాంస్కృతిక సారధి బృందం సభ్యులు మెరుగు రవీందర్, బండ వెంకన్న, ఆశ, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితర పాల్గొన్నారు.



## కేసీఆర్ ఉన్నప్పుడు రెప్ప మూసినంత సేపు కూడా కరెంటు పోకుండే

- ఇప్పుడు చుక్కలు చూపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ రామాంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రామంతాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ పరిధిలోని రామ్ శంకర్ నగర్, ఖాజా గూడా, నిర్మల్ నెస్ట్ తో పాటు పలు కాలనీలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు గడపగడపకు తిరుగుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలో పేరుతో ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా నాటినుండి కరెంటు కష్టాలు వచ్చాయని కెసిఆర్ సార్ ఉన్నప్పుడు కంటి రెప్ప మూసిసేపు కూడా కరెంటు పోలేదని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరెంటు కష్టాలు తెచ్చిందని అదేవిధంగా మతాల పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బిజెపి పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజలు తీర్పునిస్తారని ఆయన అన్నారు మీ అమూల్యమైన ఓటు రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లందరినీ కోరారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, జి మధు గౌడ్, రవి, రబ్బాని, సిద్ధిక్, బాబురావు, సతీష్ పాండు బబ్లు గౌడ్, రియాజ్, జ్యోతి, నవనీత ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రికి గుణపాఠం చెప్తామంటున్న ప్రజలు

- రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల మధుసూదన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో ఉన్న భవాని నగర్ బూత్ నెంబర్ 193 గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఏ గల్లి కెళ్ళినా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు గంటపదంగా చెబుతున్నారు కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం మతాల పేరుతో చిచ్చు పెట్టే బిజెపి నాయకులకు ఓటు అడిగి నైతిక హక్కు లేదని కెసిఆర్ సారు వలనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గ్రహించారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.







## స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఒక న్యూస్ ప్రతినిధి భామిని రఘుపతి:**

సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల స్టేట్ మరియు పట్టణ ర్యాంకర్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను గౌరవ శాసనసభ్యులు చింత ప్రభాకర్ శాలువాలతో సన్మానించారు. బిపిసి ఫస్ట్‌లో స్టేట్ నాలుగవ ర్యాంకు సాధించిన విద్యార్థిని నేహా ఫిర్దోస్ 435 మార్కులు వచ్చిన విద్యార్థిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో మెడిసిన్ చదివి పేద ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యలో ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ ఇదే స్ఫూర్తిని పట్టుదలను కొనసాగిస్తూ రాబోయే పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు సదాశిపేట పట్టణానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. ఉజ్వల కళాశాల యాజమాన్య బృందాన్ని అధ్యాపకులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ముద్ద నాగనాథులు పాల్గొన్నారు.





## మోడీ ఓరుగల్లు జనసభను జయప్రదం చేయాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 06:**

బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ ఈనెల 8న వరంగల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో' ఓరుగల్లు జనసభ'ను ఏర్పాటు చేయడం జరిగింది అని, ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరై ఈ భారీ బహిరంగసభలో పాల్గొంటున్నారు అని, బీజేపీ శ్రేణులు, అభిమానులు, యువకులు, రైతులు, మేధావులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ పిలుపునిచ్చారు. ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక చింతలపల్లి రోడ్డు, రామకృష్ణ థియేటర్ ఏరియాల్లో వివిధ బూత్ కమిటీ అధ్యక్షుల ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి గెలుపు ఖాయం అని తెలిపారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థులు స్థానికులు కాదని, బీజేపీ అభ్యర్థి ఓరుగల్లు ముద్దు బిడ్డ అరూరి రమేష్ స్థానికుడు అని ఆయన గెలిస్తే మోడీ గారి సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుంది అని, వరంగల్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్,శక్తి కేంద్రం ఇంచార్జీ వినయ్ శర్మ, బూత్ కమిటీ అధ్యక్షులు కాగు నవీన్,పప్పుశెట్టి సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ, నాయకులు ఉమేష్, మచ్చ ఉదయ్, నరేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపా

- పరిపాలనా సౌలభ్యం కోసమే జిల్లాను పట్టుబట్టి తెచ్చాను
- పేదింటి బిడ్డ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి
- పెబ్బేరు మండలం రంగాపూర్ ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపానని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వనపర్తిని గట్టి పట్టు పట్టి జిల్లాను చేస్తే నేటి పాలకులు వనపర్తి జిల్లాను రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్న స్థానిక నాయకులు స్పందించడం లేదని అన్నారు. విద్యా వైద్యం వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేశానని చెప్పారు. ఉమ్మడి జిల్లాకే చెందిన పేదింటి బిడ్డ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిపిస్తే ఆయన నాకు తోడుగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తారని చెప్పారు. కెసిఆర్ ఆశీర్వదించిన ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల ని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పద్మా వెంకటేష్, కర్రే స్వామి, వనం రాములు, రాజశేఖర్, కృష్ణారెడ్డి, గోవిందు నాయుడు, మజీద్, వడ్డే రమేష్, వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకే పట్టం కట్టండి

## ఎమ్మెల్యే మేఘారెడ్డి విస్తృత ప్రచారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చిన పార్టీకే పట్టం కట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం 11వ రోజు మార్నింగ్ వాక్ లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని 1వ,2వ వార్డు చాకలి వీధి, కటికే వీధి, మొల్లగేరి, మంగలిగేరి, కమ్మరివాడ, బ్రాహ్మణ వీధి, నడిమి గేరి, రాయిగడ్డ వీధుల మీదుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు 25 వేల పైచిలుకు



మెజారిటీ ఇచ్చారని మళ్లీ ఎంపీ అభ్యర్థికి 50 వేల పైచిలుకు మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, సమన్వయ కర్త లక్కాకుల సతీష్ కుమార్, యాపర్ల రామ్ రెడ్డి, చుక్క రాజు, ఎస్ ఎల్ ఎన్ రమేష్, కౌన్సిలర్స్ వెంకటేష్, ఎల్ఐసి కృష్ణ, నాయకులు గాంధీ, అనిల్ పాల్గొన్నారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



**వనపర్తి ప్రతినిధి , నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పానుగంటి శారదమ్మ భవన్‌లో నేడు ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సామాజికవేత్త డాక్టర్ పోచా రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోచా సర్వీసెస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పోచా రాధా రవీందర్ రెడ్డిల 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంతోపాటు రక్తదానం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే వైద్య, రక్తదాన శిబిరంలో రోగులు రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పెద్దమందడి మండల సమన్వయకర్తగా శ్రీనివాసరెడ్డి

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల కాంగ్రెస్ నాయకులు
- ఆమోదం తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఎమ్మెల్యే మేఘారెడ్డి సోదరుడు తూడి శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే నివాసంలో మండలానికి చెందిన ప్రముఖ ప్రజా ప్రతినిధులు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల నాయకుల అభీష్టం మేరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి తన సోదరుడిని మండల సమన్వయకర్తగా ప్రకటించారు. దీంతో తూడి శ్రీనివాసరెడ్డికి మండల నాయకులు అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్‌లోకి కోళ్ల వెంకటేష్..

- కండువా కప్పిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మాదిగ దండోరా ఉద్యమ నేత, బిఆర్ఎస్ జిల్లా రాజకీయ శిక్షణ కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్ కాంగ్రెస్ గూటికి చేరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు దళిత సమస్యలపై మంచి అవగాహన కలిగి ఉండడంతో పాటు ఉన్నత విద్యావంతుడు దండోరా ఉద్యమ నిర్మాత మందకృష్ణ మాదిగకు కుడి భుజంగా కొనసాగిన కోళ్ళ వెంకటేష్ తో పాటు మత్స్యకార కులానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుర్తించబడి నామినేషన్ వేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ నాగనమోని చెన్న రాములుకు చిన్నారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇరువురు నేతలు మంచి ఉన్నత విద్యావంతులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని, నన్ను నమ్ముకొని వచ్చిన నేతలకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. మరో వారం రోజుల్లో లోక్ సభ ఎన్నికల పర్వం ముగుస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించి మల్లు రవిని గెలిపించాలని కోరారు.

